ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

5★ పెద్దపల్లి జిల్లా వార్తలు
శుక్రవారం 24 అక్టోబరు 2025



- లక్ష్యం 4 లక్షల మెట్రిక్ టన్నులు..
- సన్నాలు 3.30 లక్షలు, దొడ్డు రకం 70 వేలు
- జిల్లా వ్యాప్తంగా 334 కొనుగోలు కేంద్రాలు
- సాగులో సన్న రకం 90.43 శాతం
- 48 నుంచి 72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

జిల్లాలో వానాకాలం సీజన్‌లో సాగైన వరిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో సన్న రకం 3.30 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 70వేలు కొనుగోలు చేయాలని భావిస్తు న్నారు. ధాన్యం కొనుగో లుకు జిల్లా వ్యాప్తంగా 334 కేంద్రాలను ఏర్పాటు చేస్తు న్నారు. అత్యధికంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 246 కేంద్రాలు, ఐకేపీ ద్వారా 85, హాకా ద్వారా 3 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. వానా కాలం సీజన్‌లో 2,10,046 ఎకరాల్లో రైతులు వరి పం డిస్తున్నారు. ఇందులో సన్న రకం 1,89,945 ఎకరాల్లో, దొడ్డు రకం 20,101 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. మొత్తం సాగులో 90.43 శాతం సన్నరకం పంటనే సాగు చేయడం గమనార్హం. గతేడాది వానాకాలం సీజన్ కంటే సన్నరకం పంట 23 వేల ఎకరాల్లో అద నంగా సాగు చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో కోత ఆధారంగా కేంద్రాలను ఆరం భించాలని నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో మద్దతు ధర లకు ధాన్యాన్ని విక్రయించనున్నారు. కామన్ రకం ధాన్యం క్వింటాలుకు రూ.2,369, ఫైన్ రకం ధర 2,389 రూపాయలుగా నిర్ణయించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, తేమ 17 శాతానికి మించకుండా తీసుక వచ్చిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించనున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషిన్లు, టార్పాలిన్లు సిద్ధం చేస్తున్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేం దుకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, టెంట్లు, కుర్చీలు వేయాలని, రోజుకు 10 వేల నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆ మేరకు కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. ధాన్యంలో తాలు పేరిట కోతలు విధిస్తే కఠినచర్యలు తీసుకుంటామని, కేంద్రాల్లో తూకం వేసిన వెంటనే రైతులకు తక్ పట్టీలు అందజేయాలని సూచిస్తున్నారు.

● జిల్లాలో సన్నాల సాగే అధికం..

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ వినియోగదారులకు ఈ ఏడాది ఉగాది పండుగ నుంచి దొడ్డు రకం బియ్యానికి బదులు సన్నరకం బియ్యం ఇస్తుండడంతో సన్నాల సాగు ప్రోత్స హించేందుకు గతేడాది వానాకాలం సీజన్ నుంచి క్వింటా లు ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నది. గత ఏడాది 2,30,899 క్వింటాళ్ల సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయిం చారు. దీంతో బోనస్ రూపేణా రైతులకు 115 కోట్ల 44 లక్షల 95 వేల రూపాయల బోనస్ పొందారు. అలాగే యాసంగి సీజన్‌లోనూ రైతులు సన్న రకాలను సాగు చేశారు. 79,345 క్వింటాళ్ల ధాన్యాన్ని కేంద్రాల్లో రైతులు విక్రయించగా, వారికి రావాల్సిన 39 కోట్ల 67 లక్షల 25 వేల 500 రూపాయల బోనస్ రావాల్సి ఉంది. ఈ సీజన్‌లో సన్న రకం పంట దిగుబడులు సుమారు 45.58 లక్షల క్విం టాళ్లు వస్తుందని వ్యవసాయ, మార్కె టింగ్ శాఖాధికారు లు అంచనా వేస్తున్నారు. రైతుల ఆహార అవసరాలకు, విత్తనోత్పత్తికి పోనూ 30.30 లక్షల క్వింటాళ్ల ధాన్యం కేంద్రా లకు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ అంతే మొత్తంలో వస్తే మాత్రం ప్రభుత్వం 151 కోట్ల 50 లక్షల రూపాయల బోనస్ చెల్లించాల్సి వస్తుంది. కేంద్రాల్లో రైతులు ధాన్యా న్ని విక్రయించిన 48 గంటల నుంచి 72 గంటల్లోగా వారి ఖాతాల్లో డబ్బులతోపాటు బోనస్ డబ్బు లను చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

● జిల్లాలో మొదలైన వరి కోతలు..

జిల్లాలో వారం రోజుల క్రితం నుంచే వరి కోతలు ఆరంభమయ్యాయి. వ్యవసాయ బావుల కింద సాగు చేసిన

(మిగతా 8వ పేజీలో)

త్వరలోనే యాసంగి సన్నాల బోనస్ చెల్లింపు



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎదురు చూస్తున్న యాసంగి సన్నరకం ధాన్యానికి బోనస్ డబ్బు లు త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే విజయరమ ణారావు అన్నారు. గురువారం పొత్క పల్లిలో మార్క్‌ఫెడ్ కేంద్రంతోపాటు ధాన్యం కొను గోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, అద నపు కలెక్టర్ వేణుతో కలిసి ప్రారం భిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ధాన్యంలో తేమ శాతం తగ్గిన తర్వాతనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. మక్కలకు 14శాతం, ధాన్యంలో 17 శాతం తేమ ఉండాలని తెలిపారు. ధాన్యంలో కోత ఉండదని, కోత పెడితే దృష్టికి తీసుకురావాలని కోరారు. తడిసిన, మొలక వచ్చిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని, కొంత జాప్యం అయినప్పటికీ బోనస్ డబ్బులు చెల్లిస్తామన్నారు. గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, తహసీల్దార్ ధీరజ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ సర్పం చులు దాసరి రాజన్న, పడాల రాజు, అలాగే రౌతు మనోజ్ క్రాంతివీర్, మాజీ ఎంపీటీసీలు చిన్నస్వామి, ఉడిగ సదయ్య, బోడకుంట శంకర్, చొప్పరి అల్లం సతీష్ పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదానం



సర్టిఫికెట్‌ను ప్రదానం చేస్తున్న డీసీపీ, ఏసీపీ

మంథని, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్‌లో పోలీస్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. పలువురు యువ కులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి డీసీపీ కరుణాకర్, ఏసీపీ మడత రమేష్‌లు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, వైస్ చైర్మన్‌రవీందర్, సీఐ రాజు, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు



స్కానింగ్ కేంద్రంలో తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో వాణిశ్రీ

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా, చేయమని అడిగినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి వాణిశ్రీ హెచ్చరించారు. గురువారం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని రేడియాలజీ, గైనిక్ విభాగంలో స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. రేడియాలజీ విభాగంలో స్కానింగ్ రికార్డులు, ఫామ్-ఎఫ్ రిపోర్టులు, స్కానింగ్ మిషన్ మేక్ మోడల్, క్రమసంఖ్య తదితర వివరాలను తెలుసుకున్నారు. గర్భంలో శిశువు లింగ సమాచారం అడగమని డిక్లరేషన్ తీసుకోవాలని, స్కానింగ్ పొందిన వారి వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. ఫారం ఎఫ్‌లను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయానికి ప్రతీ నెల 5వ తేదీలోగా అందజేయాలని, ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేయాలని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలుశిక్ష పడుతుందని హెచ్చరించారు. శారదానగర్‌లోని నర్సింగ్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన వివరాలను తెలుసుకున్నారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న ఉన్నారు.

ముగిసిన మద్యం షాపుల టెండర్లు

● 74 షాపులకు 1,471 దరఖాస్తులు ● ప్రభుత్వానికి రూ. 44.13 కోట్ల ఆదాయం ● గతంలో కంటే రూ.3.69 కోట్లు అదనం



దరఖాస్తుల కౌంటర్‌లో పరిశీలిస్తున్న ఈఎస్ మహిపాల్‌రెడ్డి

పెద్దపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మద్యం షాపులకు టెండర్ల దాఖలు గడువు గురువారం నాటితో ముగిసింది. మొత్తం 74 మద్యం షాపులకుగాను 1471 దరఖాస్తులు వచ్చాయి. వీటి రూపేణా ప్రభుత్వానికి 44 కోట్ల 13 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. ఈ నెల 27వ తేదీన ఉదయం 11 గంటలకు బంధంపల్లిలోని స్వరూప గార్డెన్‌లో డ్రా పద్ధతిన లైసెన్స్‌దారులను ఎంపిక చేయనున్నారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి 2027 నవంబర్ 30 వరకు రెండేళ్ల పాటు జిల్లాలో గల 74 మద్యం షాపుల నిర్వహణకు గాను ప్రభుత్వం టెండర్ దరఖాస్తులను ఆహ్వానించింది. 2 లక్షలు ఉన్న దరఖాస్తు ఫారాన్ని 3 లక్షలకు పెంచింది. గతంలో 77 షాపులు ఉండగా, 2022 దరఖాస్తులు వచ్చాయి. తద్వారా 40 కోట్ల 44 లక్షల ఆదాయం వచ్చింది. ఈసారి దరఖాస్తుల ధర పెంచడంతో వ్యాపారులు ఆచీతూచి అడుగులు వేశారు. గతంలో కంటే దరఖాస్తుల సంఖ్య తగ్గినప్పటికీ, ఆదాయం మాత్రం అదనంగా 3 కోట్ల 69 లక్షల రూపాయలు వచ్చింది. వాస్తవానికి దరఖాస్తుల గడువు తేదీ ఈ నెల 18వ తేదీ నాటికే ముగియగా 1378 వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కంటే దరఖాస్తు లు తక్కువగా వచ్చాయని ప్రభుత్వం 23వ తేదీ వరకు పొడిగించింది. దీంతో జిల్లాలో మరో 99 దరఖాస్తులు వచ్చాయి. పెద్దపల్లి సర్కిల్ పరిధిలోని 20 షాపులకు 421 దర ఖాస్తులు, సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని 15 షాపులకు 299, రామగుండం సర్కిల్ పరిధిలోని 24 షాపులకు 470, మంథని సర్కిల్ పరిధిలోని 15 షాపులకు 281 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు.

అరుణాచలానికి ఆర్టీసీ బస్సు

మంథని, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అరుణ చల గిరి దర్శనానికి మంథని డిపో నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పించినట్లు డీఎం శ్రావణ్‌కుమార్ గురువారం తెలి పారు. మంథని నుంచి నవంబర్ 3న సాయంత్రం బయలుదేరి కరీంనగర్, హైదరాబాద్ మీదుగా కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 4వ తేదీ రాత్రి బస్సు అరుణాచలం చేరుకుంటుందన్నారు. 5వ తేదీ రాత్రి అరుణాచలం నుంచి బయ లు దేరి 6వ తేదీ ఉదయం అలంపురం జోగులాంబ అమ్మవారి దర్శనం అనంతరం కరీంనగర్ మీదుగా బస్సు మంథనికి చేరుకుంటుందన్నారు. ఒక్కరికి ఫుల్ టిక్కెట్ రూ. 5040, హాఫ్ టిక్కెట్ రూ. 3790 చార్జీ అవుతుందన్నారు. భక్తులు సెల్ నెం. 9959225923, 9948671514లను సంప్ర దించాలని సూచించారు.

సింగరేణి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌పై వేటు



సిమ్స్ మెడికల్ కళాశాల

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందుపై ప్రభుత్వం వేటు వేసింది. ఆమెను ప్రిన్సిపాల్ విధుల నుంచి తప్పిస్తూ వైద్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు గురు వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జీఓ 500విడుదల అయ్యింది. హిమబిందు స్థానంలో అదే కళాశాలలో బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ నరేందర్‌ను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఆమెపై క్రమశిక్షణ చర్యలు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. ఆమెకు వేరే చోట పోస్టింగ్ ఇవ్వకుండా అదే కళాశాలలో పిడియాట్రిక్ హెచ్‌ఓడీగా కొనసాగిస్తున్నట్టు పేర్కొన్నారు. సింగరేణి మెడికల్ కళాశాల ప్రారంభం నుంచి హిమబిందు ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ నివేదికతో ఆమెపై చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. హిమబిందు మొదటి నుంచి వివాదా స్పదురాలిగా ఉన్నది. హిమబిందు ప్రిన్సిపాల్‌గా వ్యవహరి స్తుండగా, ఆమె భర్త దయాల్‌సింగ్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తున్నారు. దీన్ని అడ్డుపెట్టుకుని ఆమె జనరల్ ఆసుపత్రిలో పెత్తనం చెలా యించడం, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడం వివాదాస్పదమైంది. అవుట్ సోర్సింగ్ నియా మకాల్లో కారు డ్రైవర్ ద్వారా ప్రిన్సిపాల్ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. మెడికల్ కళాశాలలో జరిగిన నియామకాల్లో అవకతవకల్లో ఆమె ప్రమేయం ఉన్నట్టు తెలుస్తోంది. మెడికల్ కళాశాలలో విద్యా ర్థులు, సిబ్బందిపై దురుసుగా వ్యవహరించడం, మెస్ బిల్లులు, సిబ్బంది వేతనాల బిల్లుల విషయంలో డీఎంఈకి ఫిర్యాదులు వెళ్లాయి. ప్రభుత్వాసుపత్రి వైద్యులు మూకుమ్మడిగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ వద్దకువెళ్లి ఆమె వేధింపులు భరించలేక పోతున్నా మని, ఆమెపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. కలెక్టర్ తరచూ మెడికల్ కళాశాలకు అను బంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసి సూచనలు చేసినా వాటిని ఆచరణలో పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందనే విమర్శలున్నాయి. ఈ పరిస్థితులను కూడా ప్రభుత్వానికి నివేదించినట్టు సమాచారం. వైద్యుల ఫిర్యాదులను తోసి కాంట్రా క్టర్లను ఇబ్బందులు పెడుతున్న విషయమై వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం డైరె క్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ ద్వారా నివేదిక తెప్పించుకు న్నట్టు తెలుస్తుంది. ఆ నివేదిక మేరకే ఆమెపై చర్య తీసుకున్నట్టు సమాచారం.

NOTICE

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT MANTHANI
Appeal Suit No. 02 of 2025.

Between:-
Mandala Narashimha Reddy ....Appallant
And
Jungari Rajamma & 2 others .....Respondents

To
R2. Mandala Bakka Reddy s/o Late Buchi Reddy, Age 70yrs, Occ: Agriculture, R/o. Annapurna Colony, Jyothinagar, NTPC.

You are hereby directed by the Hon'ble Senior civil Judge's Court at Manthani to appear in the above Appeal Suit as No.02/20 25 on the file of the said court on 28.11.2025 at 10.30 A.M. before the Hon'ble, Senior Civil Judge's Court Manthani otherwise the matter will be decided as

Therefore you are hereby directed to appear on the abovesaid date and time either Through advocate or personal.

Hence the notice.
// BY ORDER OF THE COURT//
Sd/- S.CHANDRASHEKAR
ADVOCATE of Manthani

ఖని ఆసుపత్రిలో కిమోథెరపి ప్రారంభం



కీమోథెరపి వార్డును ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ దయాల్‌సింగ్

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గోదా వరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కేన్సర్ రోగుల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. గురువా రం కేన్సర్ రోగులకు కీమో థెరపిని ఆసుపత్రి సూప రింటెండెంట్ దయాల్‌సింగ్, ఆర్ఎంఓ దండె రాజు ప్రా రంభించారు. వారు మాట్లా డుతూ ఇటీవల రాష్ట్ర ప్రభు త్వం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న జన రల్ ఆసుపత్రిలో ప్రత్యేకంగా కేన్సర్ వార్డును ఏర్పా టు చేశారని, ఇక్కడ రోగులకు కిమోథెరపి చేయ నున్నట్టు వారు చెప్పారు. గతంలో కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లో చికిత్స చేయించుకునేవారు. రాష్ట్ర ప్రభుత్వం జనరల్ ఆసుపత్రులకు అనుబంధంగా ప్రతి ఆసుపత్రిలో పది పడకల కేన్సర్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కేన్సర్‌లో స్టేజ్-1, 2, 3 దశలను పరిశీలించిన తరు వాత ఇక్కడనే కీమోథెరపి చేయనున్నట్టు వారు చెప్పారు. ఇటీవల కేన్సర్ కేసులు పెరిగాయని, మొదటి దశలోనే నివారించేందుకు ప్రభుత్వాసు పత్రిలో కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. డాక్టర్ అరుణ, ఇర్ఫాన్, సిబ్బంది పాల్గొన్నారు.

అందుగులపల్లి రైల్వేగేట్ మూసివేత

పెద్దపల్లి రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : అందుగులపల్లి పరిధిలోని రైల్వే గేట్ నెంబర్ 44ను అత్యవసర మరమ్మతు దృష్ట్యా ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు మూసివేయనున్నట్లు రైల్వే అధి కారులు ప్రకటనలో తెలిపారు. అందుగులపల్లి గేట్ వద్ద రైల్వేట్రాక్ మరమ్మతు చేపడుతున్నామని, అం దుగులపల్లి, దేవునిపల్లి ప్రజలు గమనించి రైల్వే అధికారులకు సహకరించాలని అధికారులుకోరారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME
I, "PEDDIRAJU SANDHYARANI" W/O. PEDDIRAJU VENUMADHAV RAJU, R/O. H.NO: 9-5-57, SAPTHAGIRI COLONY, KARIMNAGAR. I HAVE CHANGED NAME AS "EELAPANTI SANDHYARANI" W/O. PEDDIRAJU VENUMADHAV RAJU.
AJK-17352

CHANGE OF NAME
I, "ZAHEDA BEGAM" W/O. MOHAMMED YAZDANI, R/O. H.NO: 10-39/5C/1A/1, CITIZEN COLONY, ROAD NO-6, BOMMAKAL, KARIMNAGAR. I HAVE CHANGED NAME AS "ZAHEDA BEGUM" W/O. MOHAMMED YAZDANI.
AJK-17352

CHANGE OF NAME
I, "MOHAMMED YESUDANI" S/O. MOHAMMED SAMDANI, R/O. H.NO: 10-39/5C/1A/1, CITIZEN COLONY, ROAD NO-6, BOMMAKAL, KARIMNAGAR. I HAVE CHANGED NAME AS "MOHAMMED YAZDANI" S/O. MOHAMMED SAMDANI.
AJK-17352

CHANGE OF NAME
I, Here I, No. 2623554P Rank: SEP, UNIT: 26 MADRAS, Presently Residing at H.No:- 3-58, Vill & Po : Buggaram, Tal & Dist: Jagtial, State: Telangana, Pin code: 505454, I have Changed my Father Name from K. NARAYANA to KANDHI NARAYANA Vide affidavit sworn before Advocate & Notary Anumalla Krishnahari at Jagtial on 25/03/2025.
AJK-250636

CHANGE OF NAME
I, Here I, No. 2623554P Rank: SEP, UNIT: 26 MADRAS, Presently Residing at H.No:- 3-58, Vill & Po : Buggaram, Tal & Dist: Jagtial, State: Telangana, Pin code: 505454, I have Changed my Mother Name from K. LAXMI to KANDHI LAXMI Vide affidavit sworn before Advocate & Notary Anumalla Krishnahari at Jagtial on 24/03/2025.
AJK-250637

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతి ప్రకటనలకై సంప్ర: 99854 11174

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్: 9703618691, 9985410640
జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్: 99854 11262
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063





ప్రకటనలకై సంప్ర: 99854 11174
కరీంనగర్ సెల్: 99854 11278, 99859 21353, 97036 18691, 99854 10640, జగిత్యాల సెల్: 99854 11262,
మెట్‌పల్లి సెల్: 70131 42966, వేములవాడ, సిరిసిల్ల సెల్: 99854 11063

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం



సాన్విత(ఫైల్), మృతిచెందిన అజేరియా

సిరిసిల్ల క్రైం/చందుర్తి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మొదటి బైపాస్ రహదారిలో గురువారం కారు, స్కూటీ ఢీకొన్న ప్రమాదంలో పిట్టల సాన్విత(9), అజేరియా(37) మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్టల అంజయ్య, నీరజ దంపతులకు ఇద్దరుకూతుళ్లు. ఇటీవల మూడో తరగతి చదువుతున్న పెద్దకూతురు సాన్వితకు జ్వరం రావడంతో కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని తల్లిగారి ఇంటికి నీరజ తన ఇద్దరు కూతు ళ్లను తీసుకొని వెళ్లింది. తిరిగి గురువారం ఇద్దరు కూతుళ్లతో కలిసి నీరజ నిమ్మపల్లి నుంచి తిమ్మాపూర్ వెళ్లేందుకు బయలుదేరింది. ఈక్రమంలో సిరిసిల్లలో తనకు తెలిసిన మేస్త్రీ కలవడంతో అతడి స్కూటీపై పెద్దకూతురును ఎక్కించి చిన్న కూతురితో కలిసి ఆమె ఆటోలో వెళ్లింది. ఇదేక్రమంలో బైపాస్ రహదారి వద్ద కె.కన్వెన్షన్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న స్కూటీకి వేములవాడ వైపు నుంచి వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో పెద్దకూతురు పిట్టల సాన్విత(9), ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పెద్దచర్ల మండలం వెంగయ్యపల్లి గ్రామానికి చెందిన మేస్త్రీ ముప్పారపు అజేరియా(37) మృతిచెందారు. అంబులెన్స్‌లో వారిని ఆసుపత్రికి తరలించగా అప్ప టికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కె కృష్ణ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం సాన్విత అంత్యక్రియలు చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించారు.

అప్పుల బాధతో బావిలో దూకి బలవన్మరణం


రాజ్‌కుమార్(ఫైల్)

సుల్తానాబాద్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు, క్రెడిట్ కార్డుపై తీసుకున్న అప్పులు, ఎత్తుకున్న చిట్టీడబ్బులు చెల్లించని స్థితిలో జీవితంపై విరక్తిచెంది బావిలో దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన న్యాతరి రాజు, అలియాస్ రాజ్‌కుమార్(37) కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పని చేస్తున్నాడు. ఇద్దరు పిల్లల చదువు, కుటుంబ పోషణనిమిత్తం క్రెడిట్‌కార్డులపై తీసుకున్న అప్పులు దాదాపు రూ.8 లక్షలయ్యాయి. వీటిని ఎలా చెల్లించాలని కుటుంబ సభ్యులు, భార్యతో నిత్యం బాధపడుతుండేవాడు. క్రెడిట్ కార్డు డబ్బులు చెల్లించే సమయం దగ్గరపడటంతో ఎలా కట్టాలో తెలియక ఆవేదనకు గురయ్యాడు. మంగళవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో ఇంట్లోనే సెల్‌ఫోన్ వదిలివేసి శాస్త్రీనగర్ నుంచి రైస్ మిల్లుల వైపువెళ్లి వ్యవసాయ బావిలోదూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు ఎంత వెతికినా దొరకపోవడంతో సీసీ ఫుటేజీ చూడగా బావివద్ద రాజుకు సంబంధించిన బైక్, చెప్పులు కనబడ్డాయి. కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. రెండు రోజుల తర్వాత గురువారం వ్యవసాయ బావిలో మృతదేహం బయటపడింది. భార్య రమ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు. క్రెడిట్‌కార్డుల డబ్బులు చెల్లించక పోవడంతోనే ఫోన్ రావడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య రమ్య తెలిపింది.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

బోయినపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యం బారిన పడిన ఓవృద్ధురాలు మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బోయినపల్లి మండలం దేశాయిపల్లెలో గురువారం జరిగింది. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. దేశాయిపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల నర్సమ్మ(65) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈక్రమంలో ఆమె తీవ్రమానసిక ఆందోళనకు గురై బుధవారం ఉదయం ఇంటినుంచి బయటకు వెళ్లింది. గురువారం ఉదయం విలాసాగర్ చెరువులో ఆమె మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి కుమారుడు పెండ్యాల శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదుమేరకు పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. తనతల్లి అనారోగ్యంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జగిత్యాలరూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం కల్లెడ వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బుగ్గారం మండలకేంద్రానికి చెందిన సుద్దాల నరేష్(30) అనే యువకుడు మృతిచెందాడు. జగిత్యాలరూరల్ ఎస్ఐ సధాకర్ తెలిపిన వివరాల ప్రకారం నరేష్ తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో కల్లెడ వద్ద గల వాటర్‌ప్లాంట్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో తలకు బలమైన గాయాలై నరేష్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి కాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సధాకర్ తెలిపారు.

కారు ఢీకొని యువకుడి మృతి

జగిత్యాల అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అతివేగంగా కారు రివర్స్ తీయడంతో అదుపుతప్పి నిద్రిస్తున్న వ్యక్తిపైకి దూసుకుపోవడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన జగిత్యాల పట్టణంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం జగిత్యాల పట్టణంలోని అంగట్లో అర్ధరాత్రి మిట్టపెల్లి సాయి అనే యువకుడు తనకారును అతివేగంగా రివర్స్ చేశాడు. అయితే అక్కడనిద్రిస్తున్న జన్నారంమండలం చింతగూడ గ్రామానికి చెందిన సతీష్(34) అనేయువకుడు కారు ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. సతీష్ పట్టణంలో ప్లాస్టిక్ వస్తువులు సేకరించి వచ్చిన సొమ్ముతో పొట్ట పోసుకుంటాడని అక్కడి వారు తెలిపారు. కాగా నిర్లక్ష్యంగా వాహనాన్ని రివర్స్ తీసి యువకుని మృతికి కారణమైన వ్యక్తిపై జగిత్యాల పోలీసులు కేసు నమోదు చేశారు.

జానపదానికి జీవం పోస్తున్న సుగుణ

ఆసువుగా పదాల అల్లిక... రాగరంజితమైన పాటల ప్రవాహం


పాట పాడుతున్న సుగుణ

పెద్దపల్లి కల్చరల్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): ఆమె గొంతెత్తితే రాగరంజితం.. ప్రకృతిలో మమేకమై పాటల పూతోటలను పూయిస్తుంది. జానపదానికి జీవం పోస్తుంది. పల్లె పాటలతో ముంచెత్తిస్తుంది. రోకటి పోటువేసినా, విసురాయ విసిరినా, పొయ్యి ఊదినా, వంట చేసినా, పొలానికి, జాతరలకు వెళ్లినా, ఏ పని చేసినా ఆ పనికి తగ్గట్టుగా అప్పటికప్పుడు అల్లిక చేసి పాటల దరువు వేస్తుంది ఎముజాల సుగుణ. జిల్లా కేంద్రం సమీపంలోని రాఘవాపూర్‌లో వ్యవసాయ కుటుంబానికి చెందిన సుగుణ 60 ఏళ్ల వయస్సులో కూడా అద్భుతంగా పాటల అల్లిక చేసి పాడుతోంది. 30 ఏళ్లుగా నిరంతరం పాడుతున్న సుగుణకు 2004లో జరిగిన శాతవాహన ఉత్సవాల్లో ప్రశంసాపత్రం అందుకొన్నది. అచ్చమైన బతుకమ్మ పాటలు, జోలపాటలు, ఇసుర్ రవుతు పాటలు, కలువులు, నాట్లు, సంకురాత్రి, పెండ్లి పాటలు ఒకటేమిటి అలవోకగా పాటలను పాడుతుంది. తండ్రి వారసత్వంగా నేర్చుకున్న పాటలు భర్త నారాయణ ప్రోత్సాహంతో 30 ఏళ్లుగా పాడుతున్నానని పేర్కొంది. 2006లో జరిగిన ఒక ప్రమాదంలో ఇద్దరు పిల్లలు చనిపోగా మరొకరు మేషన్ పని చేస్తూ బతుకుతున్నాడు. దంపతులు తమకు వచ్చే పెన్షన్‌తో జీవనం కొనసాగిస్తున్నారు. కరీంనగర్ కళాభారతిలో జరిగిన ఒక


ప్రశంసాపత్రాలతో సుగుణ

ప్రోగ్రాంలో సుగుణ పాటలకు ముగ్ధులై మరో పది పాటలను నిర్వాహకులు పాడించారని తెలిపారు.చీటీ చీర కట్టుకున్న బావయ్యో... చిరంజీవి సినిమా చిత్రంగా ఉన్నది రావయో.... కొడకనమ్ము కొంటది- కోడి తెచ్చు కొంటది... కొమ్మ కొమ్మ పువ్వులేరి... కొన్ను కింద బోసి... తీగ మల్లెలో కమల్లెలో పాట, గద్దర్ మరణం తర్వాత... గోసి గొంగడి ఏసీ గళ్ల గళ్లన గజ్జెలు గట్టి గద్దరన్న లీకపోయెనో... అంటూ పాడిన పాటలు పాడుతుంటే కళ్ల నీళ్ల తెప్పిస్తాయి.

శ్రీలక్ష్మి నీ మహిమలు గౌరమ్మ- కంచు మట్టి మోగునా గౌరమ్మ

ఎరుకల నాంచారి కథను అద్భుతంగా చెబుతుంది. పచ్చ పచ్చాని చిలక చిలకో మారామ చిలకో... గళ్ల గళ్లన లేసె బంగారి సిలకో... నారామ చిలక, నారామచిలకా....గాయకుడు సాయిచందు చనిపోతే ఆయనపై పాడిన పాట తెలంగాణ ఉద్యమంపైన వంటావార్పులపైన అలాఒకగా అల్లిక చేస్తూ పాటలను పాడారు. ప్రతిభ ఉన్న సుగుణవ్వను ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సాంస్కృతిక శాఖ సుగుణ ప్రతిభను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెండు రోజుల వ్యవధిలో తండ్రీకొడుకుల మృతి

● కుటుంబంలో విషాదం



పర్శరాములు, శ్రీనివాస్‌గౌడ్(ఫైల్)

తంగళ్లపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల వ్యవధిలో తండ్రీ కొడుకులు మృతిచెందిన సంఘటన తంగళ్లపల్లి మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మెరుపుల పర్శరాములు(70) వృద్ధాప్య సమస్యలతో మంగళవారం మృతిచెందాడు. విషాదం నుంచి తెరుకోకముందే గురువారం మృతుడి కుమారుడు మెరుపుల శ్రీనివాస్‌గౌడ్(40) మృతిచెందడంతో కుటుంబంలో విషాదం అలుముకుంది. ఉపాధినిమిత్తం దుబాయి వెళ్లి మూడేళ్ల క్రితం వచ్చిన శ్రీనివాస్‌గౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఏడాదినుంచి కిడ్నీ సంబంధిత వ్యాధితోమంచానికే పరిమితమయ్యాడు. తండ్రి మృతిచెంది 48గంటలు గడవకముందే శ్రీనివాస్ మృతి చెందడం పలువురిని కలచివేసింది. మృతుడు శ్రీనివాస్‌గౌడ్‌కు భార్య యమున, ఇద్దరు కుమా రులు యశ్వంత్, యువాన్ ఉన్నారు.

అదనపు కట్నం కేసులో నిందితుడికి జైలు

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 23 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కోసం వేధించడంతోపాటు చంపుతానని బెదిరించిన కేసులో నిందితునికి మూడుసంవత్సరాల జైలుశిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల అసిస్టెంట్‌సెషన్స్ జడ్జి వెంకట్ మల్లిక్ సుబ్రహ్మణ్యశర్మ తీర్పు వెలువ రించారు. పెగడపల్లి మండలం దోమల కుంట గ్రామానికి చెందిన లక్ష్మికి గంగాధర మండలం చర్లపెల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. అనంతరం లక్ష్మిని అదనపు కట్నం కోసం శ్రీనివాస్ వేధించాడు. బతుకు దెరువు కోసం విదేశాలకు వెళ్లి వచ్చేవాడు. వేధింపులపై పలుసార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. అయినప్పటికీ మార్పు రాని శ్రీనివాస్ 2016 సెప్టెంబరు 5న లక్ష్మీ తన తల్లిగారి ఇంటి వద్ద ఉండగా ఆమెపై, పిల్లలపై కిరోసిన్ పోసి చంపడానికి ప్రయత్నించాడు. దీంతో తన భర్త వల్ల ప్రాణ హాని ఉందని లక్ష్మీ పెగడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సాక్షులను విచారించిన అసిస్టెంట్ సెషన్ జడ్జి వెంకట్ మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ నిందితుడికి శిక్ష విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు.

మందుల కంపెనీ యజమానికి జరిమానా

జగిత్యాల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): నాణ్యతలేని మందుల వ్యవహారంలో ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన జేపీడ్రగ్స్ అను కంపెనీ యజమాని వినోద్‌కుమార్‌కు రూ.40 వేల జరిమానా, వారం జైలుశిక్ష విధిస్తూ జగిత్యాల మొదటి అదనపున్యాయమూర్తి శ్రీనిజ గురువారం తీర్పును వెల్లడించినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఉపేందర్ తెలిపారు. జిల్లాలో 2023 సంవత్సరం నవంబరులో పలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో తనిఖీలుచేయగా జిల్లా కేంద్రం లోని మోతేవాడ పీహెచ్‌సీలో పాంటాప్రోజోల్ అనుమందు యొక్క శాంపిల్ స్వీకరించి టెస్టిం గ్ నిమిత్తం హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపిం చామన్నారు. సంబంధిత మెడిసిన్ నాణ్యత లేనిదిగా ల్యాబ్ నుంచి రిపోర్టు వచ్చిందన్నారు. దీంతో ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన జేపీ డ్రగ్స్ కంపెనీ యాజమాని వినోద్ కుమార్‌పై డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారని తెలిపారు. ఈ కేసులో వాదనలు విన్న మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీనిజ తీర్పు ను ఇచ్చినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఉపేందర్ పేర్కొన్నారు.

రూ.7100 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌యార్డులో క్వింటాల్ పత్తి ధర రూ.7100 పలికింది. గురువారం మార్కెట్‌యార్డుకు 124 మంది రైతులు 1040క్వింటాళ్ల విడిపత్తి, 15 మంది రైతులు 23క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలంపాటద్వార గరిష్ఠ ధర రూ.7100, కనిష్ఠ ధర రూ.5500 చెల్లించి పత్తికొనుగోళ్లు చేపట్టారు. నేడు మార్కెట్‌యార్డులో సీసీఐ పత్తికొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం తెలిపారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం

● రాచర్లగొల్లపల్లిలో విషాదం


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కోసం మస్కట్ దేశానికి వెళ్లిన ఆకుల శ్రీకాంత్‌గౌడ్(32) అనారోగ్యంతో ఈనెల 19న మృతిచెందగా గురువారం స్వగ్రామమైన ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లికి మృతదేహం చేరుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థుల కథనం మేరకు.. గ్రామంలోని ఆకుల రేణుక-అంజాగౌడ్ దంపతుల కొడుకు శ్రీకాంత్ స్థానిక కల్లు దుకాణంలో పని చేస్తుండేవాడు. సరైన పనులు లేకపోవడం వల్ల హైదరాబాద్‌లో ప్రైవేటు సంస్థలో చేరి విధులు నిర్వహించాడు. చేతినిండా పనులు లేక సుమారు రూ.3 లక్షల అప్పుల పాలయ్యాడు. దాంతో ఉపాధి కోసం నాలుగు నెలల కిందట మరో రూ.3 లక్షలు బాకీలు చేసి మస్కట్ దేశానికి వలస వెళ్లాడు. రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చివరికి పరిస్థితి విషమించి ఈనెల 19న చనిపోయాడు. మృతదేహం కోసం కుటుంబ సభ్యులు, బంధువులు నాలుగురోజుల పాటు పడిగాపులు కాశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో యువకులు శ్రీకాంత్ మృతదేహం ఇంటికి చేరుకుంది. కాగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

రెండు కిలోల గంజాయి పట్టివేత

కరీంనగర్ క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని బ్యాంక్ కాలనీలోని ఒక ఇంటిలో నిల్వ ఉంచి రెండు కిలోల గంజాయిని పోలీసులు పట్టుకొని నిందితుడు చిక్కులపల్లి సాయి విగ్నేష్(23)ను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. త్రీటౌన్ సీఐ జాన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో చిక్కులపల్లి సాయివిగ్నేష్ గంజాయికి అలవాటుపడ్డాడు. చదువు పూర్తి అయిన తరువాత కరీంనగర్‌కు వచ్చి స్థానికంగా స్నేహితులతో గంజాయి సేవించేవాడు. గత ఏడాది నవంబరులో లంబసింగి ప్రాంతంలో రెండుకిలోల గంజాయిని కొనుగోలు చేసిన సాయి విగ్నేష్ కరీంనగర్‌కు తీసుకువచ్చి బ్యాంక్ కాలనీలోని తన ఇంటి టెర్రస్‌పై ఉన్న చిన్న గదిలో భద్రపరిచాడు. పోలీసులు సమాచారం అందుకుని ఈనెల 21న ఆఇంటిలో సోదాలు నిర్వహించగా గంజాయి పట్టుబడింది. నిందితుడిని గురువారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించామని త్రీటౌన్‌సీఐ జాన్‌రెడ్డి తెలిపారు. నిందితుడిపై కేసునమోదు చేశామని సీఐ తెలిపారు.

కారు బోల్తా ఒకరికి గాయాలు

చందుర్తి అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కారు బోల్తా పడిన సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన చందుర్తి మండలకేంద్రంలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కోరుట్ల చెందిన కర్ణ అనే యువకుడు కారులో వేములవాడకు వెళ్లి తిరిగి కోరుట్లకు వెళ్తుండగా అదుపుతప్పి చందుర్తిలో పెట్రోల్‌బంకు సమీపంలో బోల్తాపడింది. ఈ సంఘటనలో కారు నడిపిస్తున్న కర్ణకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో అతడిని వేములవాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఈఎంటి గణేష్ నాయక్ పైలెట్ మహేష్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్‌క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామ శివారులోని వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం పట్టుకున్నామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన ఇద్దరు నిందితులు నేరెళ్ల శ్రీనివాస్, బండారి అరవింద్‌లపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

వీణవంక : మండలంలోని చల్లూరు మానే రువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణాచేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొన్న పోలీసులు వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజ మానులు కొయ్యడ నవీన్, బోదాసు సంపత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి అరెస్టు

ఇల్లంతకుంట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : మల్టీపర్పస్ వర్కర్లకు ఇవ్వవలసిన వేతనాలను స్వంతానికి వాడుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ముక్తార్ అహ్మద్‌ను అరెస్టుచేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. వీర్నపల్లి మండలంలో ప్రస్తుతం పనిచేస్తున్న ముక్తార్ అహ్మద్ మండలంలోని ఒగులాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించాడు. గ్రామపంచాయతీలో పనిచేసే ఐదుగురు మల్టీపర్పస్ వర్కర్లకు ఐదు నెలల వేతనాలు ఇవ్వలేదు. దీనితో వారు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ అధికారులు చేసిన విచారణలో కార్యదర్శి రూ.లక్షా 42వేలు వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నాడని విచారణలో తేలింది. మండల పంచాయతీ అధికారి మాణిక్యరావు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గురువారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నాణ్యతగా ఇందిరా మహిళా శక్తి చీరలు

● సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్


చీరలను పరిశీలిస్తున్న దివ్య దేవరాజన్

సిరిసిల్ల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్రఉత్పత్తి నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సెర్ప్‌సీఈవో దివ్యదేవరాజన్ సూచించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మరమగ్గాలపై ఉత్పత్తి అవుతున్న ఇందిరా మహిళాశక్తి చీరల బట్టను పరిశీలించారు. మరమగ్గాల యూనిట్లను సందర్శించారు. ప్రొక్యూర్మెంట్ గోదాం, ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించారు. ఆసాములు, కార్మికులతో మాట్లాడారు. కూలి ఎంత వస్తుందని అడిగి తెలుసుకున్నారు. కార్మికులు రూ.20 వేల నుంచి రూ.25వేల వరకు వస్తుందని నిత్యం ఆర్డర్లు ఉండాలని కోరారు. ఆమెవెంట టెస్కో జనరల్‌మేనేజర్ ఎం వెంకటేశ్వరరావు, సిరిసిల్ల ఏడీరాఘవరావు, పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, రవి తదితరులు ఉన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): డూప్లికేట్ కీస్‌తో చోరీకి పాల్పడిన వ్యక్తిని గురువారం పెద్దపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న గాజుల మల్లేశం పట్టణంలోని భూమ్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. మూడునెలల క్రితం ఇంట్లోని బీరువాలో బంగారు ఆభరణాలు దాచిపెట్టాడు. ఈనెల 22న ఆభరణాలకోసం బీరువా తెరిచి చూడగా సుమారు 88గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు మల్లేశం కారు డ్రైవర్‌గా పనిచేసే సలిగంటి మణికంఠను అదుపులోకి తీసుకున్నారు. డూప్లికేట్ ఇంటి తాళం తయారు చేయించి ఆగస్టు మొదటి వారంలో, ఈనెల రెండో వారంలో, ఈనెల21న ఇంటిలోకి వెళ్లి బంగారు ఆభరణాలను దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడినుంచి 43గ్రాముల ఆభరణాలను రికవరీచేసినట్లు పోలీసులు తెలిపారు. మిగతాబంగారు ఆభరణాలను ఐఐఎఫ్ఎల్ యూనిమనీ ఫైనాన్స్‌లో కుదువబెట్టి వచ్చిన డబ్బులను అవసరాలకు వాడుకున్నట్లు తెలిపాడు. నిందితుడి వద్ద ఫైనాన్స్‌కు సంబంధించి రిసీప్టలను, డూప్లికేట్ కీ, నేరస్థుడి బైక్‌ను సీజ్‌చేసి కోర్టులో హాజరు పరిచ్చినట్లు పోలీసులు తెలిపారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

● డీసీఈబీ జిల్లా కార్యదర్శి భగవంతయ్య ● ఉమ్మడి జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ టీటీ పోటీలకు విశేష స్పందన


టేబుల్ టెన్నీస్ ఆడుతున్న బాలురు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కరీంనగర్ డీసీఈబీ కార్యదర్శి భగవంతయ్య అన్నారు. జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కేహెచ్‌ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో గురువారం ఉమ్మడి జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14,17 బాల బాలికల టేబుల్ టెన్నీస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు కరీంనగర్, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల నుంచి 300మంది క్రీడాకారులు హాజరై ప్రతిభచాటారు. ఈ పోటీలను ప్రారంభించిన డీసీఈబీ కార్యదర్శి మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటి విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. డీసీఈబీ ద్వారానే స్కూల్ గేమ్స్‌కు నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. కేహెచ్‌ఆర్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రభుత్వం అందిస్తున్న రెండుశాతం రిజర్వేషన్‌ను సద్వినియోగం చేసుకొని విద్యా, ఉద్యోగావకాశాలను మెరుగుపరుచుకోవాలన్నారు. అనంతరం బాలబాలికలకు వేర్వేరుగా అండర్-14, 17 విభాగాల్లో టేబుల్ టెన్నీస్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లావిద్యాశాఖ సెక్టోరియల్ అధికారి కే అశోక్ రెడ్డి, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్, వివిధ జిల్లాల ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు కొమురోజు శ్రీనివాస్, అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల రవిందర్‌గౌడ్



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్

గణేశ్‌నగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయాలని, పార్టీ పరంగా 42 శాతం కేటాయిస్తామంటే ఊరుకునేది లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల రవిందర్‌గౌడ్ హెచ్చరించారు. కరీంనగర్ కృషి భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల విషయంలో బీసీలను తప్పుదారి పట్టిస్తూ మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాయన్నారు. రిజర్వేషన్లు అమలు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. బీసీల జనాభాకు అనుగుణంగా వారికి రిజర్వేషన్లు దక్కడం లేదని వాపోయారు.

● ప్రభుత్వం కట్టుబడి ఉంది..

అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌తోనే కాంగ్రెస్ పార్టీ బీసీల సాధికారతకు బాటలు వేసిందన్నారు. బీసీల హక్కుల సాధన విషయంలో కాంగ్రెస్‌ప్రభుత్వం కట్టుబడి ముందుకు సాగుతోందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీల హక్కు అని తెలిపారు. కార్యక్రమంలో బీసీసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వ్యాధుల నిర్ధారణ శిబిరం



చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ

సుభాష్‌నగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా జనరల్ ఆసుపత్రిలోని మాతాశిశు ఆరోగ్యకేంద్రంలో 18సంవత్సరాలలోపు పిల్లలకు గురువారం ఉచిత గుండెసంబంధిత వ్యాధినిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్ అపోలో ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి 80 మంది పిల్లలు వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల నుంచి ఆర్‌బీఎస్‌కే టీముల ద్వారా 76 మంది పిల్లలు హాజరయ్యారని, అందులో 29మంది పిల్లలకు గుండె ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించారని తెలిపారు. వారికి హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ఉచితంగా గుండె ఆపరేషన్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ శిబిరం శుక్రవారం కూడా కొనసాగుతుందన్నారు. అనంతరం జిల్లా పోషకాహార ఉనరావాస కేంద్రాన్ని, ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వేన్షన్ సెంటర్‌ను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాజిద, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాజగోపాల్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీన, డీపీవో స్వామి, డైస్ పీడియాట్రిషియన్ డాక్టర్ వనితరెడ్డి, మేనేజర్ జ్యోతి, అపోలో హాస్పిటల్ డాక్టర్ అమూల్‌గుప్త, డాక్టర్ సునీల్‌కుమార్‌సేన్‌తోపాటు వారి బృందం ఆర్‌బీఎస్‌కే మొబైల్ టీమ్స్, డైస్ సిబ్బంది, మాతా శిశు కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పరిహారం పొంది.. పంటలు సాగు చేసి..

- పెగ్గెర్లలో వివాదాస్పదంగా వరదకాలువ భూములు
- మార్కెట్ కోసం వినియోగిస్తున్న గ్రామస్థులు
- భూమి లేక సాగు చేసుకుంటున్నామంటున్న రైతులు
- కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు



పెగ్గెర్ల శివారులో తవ్విన కందకాలు

కథలాపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఎప్పుడో ఇరవై ఏళ్ల క్రితం వరద కాలువలో భూములు కోల్పోయిన రైతులు నష్ట పరిహారం పొంది మళ్లీ అవే భూములు సాగు చేసుకోవడం కథలాపూర్ మండలంలోని పెగ్గెర్లలో వివాదాస్పదంగా మారింది. కాలువ వెంట పోసిన మొరంను గ్రామస్థులు యంత్రాలతో తొలగించి మార్కెట్ కోసం వినియోగించుకుంటున్న క్రమంలో ప్రస్తుతం కొందరు రైతులు ఆ భూమి తమదేనని చదును చేసుకుంటున్న నేపథ్యంలో వివాదానికి తెరలేపింది. వరద కాలువ నిర్మాణ సమయంలో ఈ గ్రామంలో దాదాపు 113 ఎకరాల భూమి రైతులు కోల్పోయారు. ఆ సమయంలో మూడు కేటగిరీల్లో రైతులకు పరిహారం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసింది.

వరద కాలువ ఇక్కడి రైతు లకు వరప్రదాయినిగా మారడంతో ఒక్కసారిగా భూముల సాగు విస్తీర్ణం పెరిగిపోయింది. మొక్కజొన్న, వరి, పసుపు, మిర్చి వంటి పంటలు పుష్కలంగా పండుతున్నాయి. దీంతో ఎక్కడా మార్కెట్‌కు స్థలం లేకుండా పోవడంతో వరద కాలువే దిక్కయింది. ఏటేటా గ్రామస్థులు గ్రామ శివారుల్లో మొరం తీసేస్తూ మొక్కజొన్న, వరి ధాన్యం ఆరబెట్టుకోడానికి పలు చోట్ల చదును చేశారు. ఆ స్థలాలను కొనుగోలు కేంద్రాలకు వినియోగించుకుంటున్నారు. గ్రామస్థుల డబ్బులతోనే ఆ భూములను చదును చేసుకోగా ఇప్పుడు కొందరు భూములు కోల్పోయిన రైతులు ముం దుకు వచ్చి తామే సాగు చేసుకుంటా యని స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం పంటలు కోతకు వచ్చి కేంద్రాలకు తరలించే సమయం కావడంతో రైతులు అయోమయంలో ఉన్నారు. గ్రామ పరిధిలో వరద కాలువలో కోల్పోయిన భూములను కొందరు కబ్జా చేస్తున్నారని కొలతలు వేసి హద్దులు నిర్ణయించాలంటూ గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో వివాదం చినికి చినికి గాలివానలా మారింది. కాగా ఉన్న భూముల న్నీ కోల్పోయామని కొంత భూమిని సాగు చేసుకుంటేనే జీవనం సాగుతుందని బాధిత రైతులు పేర్కొంటున్నారు. ఎస్ఆర్ఎస్పీ, రెవెన్యూ అధి కారులు ఎలాంటి నిర్ణయం తీసుకుం టారనేది చర్చనీయాంశంగా మారింది.

కాలువ నిర్మాణంలో మూడెకరాల భూమి కోల్పోయా..

– గడ్డం ప్రతాప్‌రెడ్డి, బాధిత రైతు



వరద కాలువ నిర్మాణంలో రోడ్డు పక్కనే ఉన్న మూడెకరాల భూమిని కోల్పోయాను. అందులో కొంత భూమిని తన ఖర్చులతో మొరం తొలగించుకుని విధి లేని పరిస్థితుల్లో సాగు చేసుకుంటున్నా. గ్రామస్థులు కొన్నేళ్ల క్రితం నిర్ణయించిన మేరకే పంటలు వేసుకుంటున్నా. మార్కెట్‌కు వినియోగించుకుంటున్న స్థలంలోకి ప్రవేశించడం లేదు.

రేపటి నుంచి ఉమ్మడిజిల్లా సీనియర్స్ ఖోఖో జట్లకు శిక్షణ శిబిరాలు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికైన ఉమ్మడిజిల్లా సీనియర్స్ మహిళలు, పురుషుల ఖో-ఖో జట్లకు శనివారం నుంచి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైమేందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని రేకుర్తి ఢిల్లీడిఫెన్స్ అకాడమీమైదానంలో శిక్షణా శిబిరాలను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈనెల19న జిల్లాకేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడిజిల్లా ఖో-ఖో జట్ల ఎంపిక పోటీల్లో ప్రతిభ చాటి శిక్షణ శిబిరానికి ఎంపికైన మహిళలు, పురుషులు ఈ శిక్షణ శిబిరాల్లో పాల్గొనుటకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు శనివారం మధ్యాహ్నం 2గంటలకు ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో రిపోర్టు చేయాలని సూచించారు. జిల్లా జట్ల శిక్షణ శిబిరాల అనంతరం వచ్చే నెల6,7,8,9 తేదీల్లో పెద్దపల్లి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖో-ఖోపోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య కేసులో నిందితుడికి 10ఏళ్ల జైలు

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 23 (ఆంధ్రజ్యోతి): వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న కేసులో నిందితుడు కొమురోజు రాజేందర్‌కు 10సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్ జడ్జి నారాయణ తీర్పు వెలువరించారు. బీర్‌పూర్ మండలం మంగెళ గ్రామానికి చెందిన లహరి అలియాస్ ప్రియాంకకు సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కొమురోజు రాజేందర్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో 4లక్షల రూపాయల కట్నంతోపాటు బంగారం ఇచ్చి వివాహం జరిపించారు. కొంత కాలానికి రాజేందర్ అదనపు కట్నం కోసం లహరిని వేధించసాగాడు. ఈ విషయమై పలు సార్లు పంచాయితీ నిర్వహించినప్పటికీ రాజేందర్‌లో మార్పు రాలేదు. దీంతో లహరి 2019 సెప్టెంబర్ 22న జగిత్యాల పట్టణంలో అద్దె ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో ప్రవేశ పెట్టగా నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేసిన అడిషనల్ పీపీ మల్లేశం, విచారణ అధికారులు డీఎస్పీలు ఎం వెంకటరమణ, పి.వెంకటరమణ, ఎస్ఐ అల్తాఫ్‌ఖాన్ తదితరులను ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

రాజకీయ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న యాదవ మహాసభ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు రాజయ్యయాదవ్

కరీంనగర్ టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్ మండలంలో శుక్రవారం జరిగే యాదవ రాజకీయ శిక్షణా శిబిరానికి ఉమ్మడి జిల్లాలోని యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యాదవ మహాసభ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు రాజయ్యయాదవ్, అఖిలభారత యాదవ మహాసభ కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు గాలి రవియాదవ్ కోరారు. గురువారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ కుల సంఘం నిర్వహించని విధంగా యాదవ రాజకీయ శిక్షణా శిబిరాన్ని యాదవ సంఘాల కన్వీనర్ సొగాని కొమురయ్య శుక్రవారం మానకొండూర్ మండలం ఖాదర్‌గూడెంలో ఏర్పాటు చేశారని అన్నారు. ఉదయం 10నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించే ఈ తరగతులకు పార్టీలకతీతంగా సంఘాలకు అతీతంగా రాజకీయ చైతన్యం కలిగి స్థానిక సంస్థల్లో పోటీకి సిద్ధమవుతున్న యాదవులు, యువకులు పాల్గొనాలని, ఈ శిక్షణ తరగతులు భవిష్యత్ రాజకీయాలకు దోహదపడతాయని అన్నారు. సమావేశంలో గోకుల్ ట్రస్టు అధ్యక్షుడు బబ్బూరి కుమార్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బి మల్లయ్య, నాయకులు సందబోయిన ప్రసాద్, గాదం పర్శరాములు, గోనె మల్లేశ్, బండ చంద్రయ్య, జంగ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థికి ప్రమాదం

- ట్రాన్స్‌ఫార్మర్ పేలి అంటుకున్న మంటలు



ప్రమాదస్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల అగ్రికల్చర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్‌లో గల ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్ సమీపంలో గురువారం ట్రాన్స్‌ఫార్మర్ పేలి హిమేష్‌చంద్ర అనే ఎనిమిదో తరగతి విద్యార్థికి మంటలు అంటుకున్నాయి. హిమేష్ చంద్ర హాస్టల్ బిల్డింగ్‌పై ఉన్న ఉతికిన బట్టలు తీస్తున్న క్రమంలో హాస్టల్‌ను ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కసారిగా పేలింది. దీంతో బంగ్లాపై ట్రాన్స్‌ఫార్మర్‌కు చేరువలో ఉన్న విద్యార్థి హిమేష్‌పై నిప్పురవ్వలు ఎగిసిపడి, మంటలు అంటుకున్నాయి. హాస్టల్ సిబ్బంది ఆ బాలుడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.



గాయపడ్డ విద్యార్థి హిమేష్ చంద్ర

అనంతరం మెరుగైన చికిత్స కోసం విద్యార్థి కుటుంబీకుల విజ్ఞప్తి మేరకు కరీంనగర్‌కు తరలించినట్లు జగిత్యాల జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. బాలుడికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు పేర్కొన్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. అదనపు కలెక్టర్ బీఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌తోపాటు విద్యుత్ శాఖ అధికారులు హాస్టల్‌ను సందర్శించి, ప్రమాద ఘటన తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అడవులను ధ్వంసం చేసిన ముగ్గురి రిమాండ్

రుద్రంగి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : రుద్రంగి మండలం మానాలలో అడ వులను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదుచేసి రిమాండ్ తరలించినట్టు ఎఫ్ఆర్‌వోఖలిలోద్దీన్ తెలిపారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మానాల అటవీ ప్రాంతంలో సెప్టెంబరు 20వ తేదిన అక్రమంగా అడవిని ధ్వంసం చేసిన ముగ్గురు వ్యక్తులు దాసరి గంగాధర్, బోయిని నర్సయ్య, గుగులోత్ రవిలపై కేసు నమోదు చేసి అరెస్ట్‌చేసి వేములవాడ కోర్టులో ప్రవేశపెట్టగా 14రోజులపాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు. మరో 17మందిని త్వరలోనే పట్టుకొని అరెస్ట్ చేస్తామని తెలిపారు.

అంతర్జాతీయ సదస్సులో రాంపూర్‌వాసి ప్రతిభ



సెమినార్‌లో పాల్గొన్న గోసికొండ శ్రీరాములు

హుజూరాబాద్‌రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ గోసికొండ శ్రీరాములు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడు. డా. గోసికొండశ్రీరాములు వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో సోషియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 21నుంచి 23వరకు మెల్‌బోర్న్ యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ అకాడమీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సదస్సులో భారతీయ పరిశోధనను సమర్పించటం పట్ల విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో చోరీ

ముత్తారం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓడేడు గ్రామంలో నివాసంఉంటే సింగరేణి రిటైర్డ్‌ఉద్యోగి గుజ్జ జగ్గారావు ఇంట్లో చోరీజరిగింది. జగ్గారావు, ఆయన భార్య శారద దసరా పండుగ సమయంలో గోదావరిఖనిలో కుమారుని వద్దకువెళ్లారు. వారు తిరిగి గురువారం మధ్యాహ్నం ఇంటికి చేరుకున్నారు. ఇంటి తలుపులు తెరిచి ఉండటం చూసి ఇంట్లో దొంగలు పడినట్లు గుర్తించారు. వెంటనే ఇంట్లోకి వెళ్లి బీరువాతీసి చూడగా వారు అందులో దాచుకున్న రెండు తులాల బంగారుగాజులు, తులం నల్లపూసల చైన్, రెండుతులాల పెద్ద గొలుసు, తులం బంగారం చైన్, అలాగే లక్ష నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పేర్కొన్నారు.

శివాలయంలో చోరీ

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని భూపతినగర్‌లోని శివాలయంలో బుధవారం అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సిరిసిల్లపట్టణంలోని 10వవార్డు భూపతినగర్‌లోని పాండురంగస్వామి దేవాలయంలో అర్ధరాత్రి తర్వాత దొంగలు చొరబడి స్వామి వారి బంగారు, వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. గురువారం తెల్లవారు జామున దేవాలయానికి వచ్చిన భక్తులు చూసేసరికి వస్తువులన్నీ చిందరవందరగా పడిఉన్నాయి. ఈవిషయాన్ని వెంటనే మాజీకౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్‌కు తెలియజేశారు. ఆరుతులాల బంగారు, వెండి కడాలు చోరీచేసినట్లు గుర్తించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా టౌన్‌సీఐ కృష్ణ దేవాలయానికి వచ్చి పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా గోదావరి హారతి

ధర్మపురి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో గోదావరిహారతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌శర్మ పాల్గొన్నారు..



కార్తీక మాసం ఆరంభం సందర్భంగా ధర్మపురిలో గోదావరి హారతి, పూజా కార్యక్రమం

ధర్మపురిలో ఘనంగా యమ ద్వితీయ వేడుకలు

ధర్మపురి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో యమ ద్వితీయ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనృసింహ స్వామి అనుబంధ యమ ధర్మరాజు దేవాలయంలో ఉదయం ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మపురి ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.



యమ ధర్మరాజు ఆలయంలో హారతి పూజలు

పెళ్లింట విషాదం

- పత్రికలు పంచి వస్తూ వరుడి మృతి
- నందగిరి శివారులో రోడ్డు ప్రమాదం



వంశీ(ఫైల్)

పెగడపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పెళ్లి పత్రికలు పంచేందుకు వెళ్లివస్తూ వరుడు చెట్ల వంశీ(26) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన ఘటన పెగడపల్లి మండలం నందగిరి గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగింది. జగిత్యాలరూరల్ మండలం సోమన్‌పల్లికి చెందిన చెట్ల వంశీకి హబ్సీపూర్‌కు చెందిన యువతితో ఈనెల30న వివాహం నిశ్చయమైంది. పెగడపల్లి ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల మండలం సోమన్‌పల్లికి చెందిన చెట్ల వంశీ, ఉప్పర రంజిత్‌లు ద్విచక్రవాహనంపై పెగడపల్లి మండలం అయిత్‌పల్లిలో పెళ్లి పత్రికలు ఇచ్చి తిరిగి సోమన్‌పల్లికి వెళ్తుండగా నందగిరి రైతు వేదిక వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయినట్లు తెలిపారు. దీంతో చెట్ల వంశీ తల పగిలి అక్కడికక్కడే మృతిచెందగా, రంజిత్‌కు గాయాలైనట్లు తెలిపారు. రంజిత్‌ను జగిత్యాల దవాఖానాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. కాగా ప్రమాదం ఎలా జరిగిందనేది పూర్తి స్థాయి విచారణలో తేలనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అర్బన్ బ్యాంకులో ముగిసిన నామినేషన్ల స్వీకరణ

- చివరి రోజు 33 నామినేషన్లు
- మూడు రోజుల్లో 61 మంది 73 నామినేషన్లు
- నేడు పరిశీలన
- రేపు ఉపసంహరణ... గుర్తుల కేటాయింపు



డైరెక్టర్ పదవికి నామినేషన్ వేస్తున్న మునిపల్లి ఫణిత



బ్యాంకులో అభ్యర్థులు, సభ్యుల కోలాహలం

కరీంనగర్ టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అర్బన్‌బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ముగిసింది. 12 డైరెక్టర్ స్థానాలకు మూడు రోజుల్లో 61 మంది అభ్యర్థులు 73 నామినేషన్ సెట్లను ఎన్నికల అధికారికి అందజేశారు. గురువారం చివరిరోజున 26 మంది 33 నామినేషన్ పత్రాలను సమర్పించారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన చేస్తారు. శనివారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. ఉపసంహరణ అనంతరం తుదిజాబితా విడుదల చేయడంతోపాటు పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కూడా కేటాయిస్తారు. నవంబరు 1న జరిగే ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో పోటీచేస్తున్న అభ్యర్థులు, ఓటర్లతో బ్యాంకు సందడిగా మారింది. గురువారం మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లను ఎన్నికల అధికారి, జగిత్యాల డీసీవో సీహెచ్ మనోజ్‌కుమార్ స్వీకరించారు. చివరిరోజున ఎస్సీ, ఎస్టీ కేటగిరీలో అనంతరాజు మన్నే, అలిసేరి ఆనంద్ రెండు సెట్లు, ముషీరాబాద్ లింగరాజు, సరిళ్ల ప్రసాద్ నామినేషన్లను వేశారు. మహిళా కేటగిరీలో మునిపల్లి ఫణిత, వరాల జ్యోతి, దామెర శ్రీలత, యాంగ్ల కావ్య ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. జనరల్ కేటగిరీలో చింతల కిషన్, యాగండ్ల రవికుమార్, చిందం శ్రీనివాస్, ఉమ్మెత్తుల శ్రీనివాస్‌రెడ్డి, ఇరుమల్ల మల్లేశం, అక్కనపల్లి కాశీనాథం, కన్నెసాయి, చిట్ల రవీందర్, గాదె కార్తీక్ సాయి, సాయిల్ల రాజమల్లయ్య, పాక సురేశ్, తాటికొండ భాస్కర్, తిరుమని కరుణాకర్, వజీర్ అహ్మద్, ఎడబోయిన రామకృష్ణారెడ్డి, ఎండి.బషీరొద్దీన్, లుక్క రాజేశం, రామకృష్ణయ్య, నార్ల శ్రీనివాస్ నామినేషన్లు వేశారు. అలాగే మరికొందరు ఇప్పటికే డైరెక్టర్ పదవికి నామినేషన్లు వేయగా గురువారం మరోసెట్ నామినేషన్లు వేశారు. కొందరు రెండుసెట్ల నామినేషన్లను దాఖలుచేశారు. మొత్తంగా మూడు రోజుల్లో 61మంది 73నామినేషన్లను దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.

- ఊపందుకోనున్న ప్రచారం..

రాజకీయపార్టీలతో సంబంధం లేకుండా జరిగే బ్యాంకుపాలకవర్గ ఎన్నికలకు గుర్తుల కేటాయింపు కీలకం కావడంతో శనివారం ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం గుర్తులను కేటాయిస్తారు. గుర్తుల కేటాయింపుతోపాటు బ్యాలెట్‌లో క్రమసంఖ్య కూడా ప్రకటించడంతో వాటి ఆధారంగానే ప్రచారం చేసుకునేందుకు డైరెక్టర్ పదవికి నామినేషన్లు వేసిన వారంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఇక తాజామాజీ చైర్మన్ గడ్డంవిలాస్‌రెడ్డి, మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ స్వతంత్రంగా ప్యానళ్లను ఏర్పాటుచేసుకొని ఇప్పటికే తమ ప్యానల్ అభ్యర్థులను ప్రకటించి ప్రచారాన్ని ప్రారంభించారు. మరోవైపు ప్యానల్స్‌తో కాకుండా స్వతంత్రంగా పోటీకి సిద్ధమైన వారు సోషల్ మీడియా ద్వారా సభ్యుల మద్దతు కోరుతుండగా, కలిసివచ్చే అభ్యర్థులతో ప్యానల్స్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. శనివారం తుదిజాబితా, గుర్తుల కేటాయింపుతో అర్బన్ బ్యాంకు ఎన్నికలు మరింత వేడిపుట్టిస్తాయని భావిస్తున్నారు.

ఊడిన ఆర్టీసీ బస్సు టైరు

- డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

ధర్మపురి, అక్టోబరు, 23 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలం నేరెళ్ల దగ్గర ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు వెనుక టైరు గురువారం ఊడిపోయింది. బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పింది. జగిత్యాల బస్‌డిపోకు చెందిన టీఎస్ 02యుఏ9775 అనేనంబర్ గల బస్ ధర్మపురి నుంచి జగిత్యాల వైపు వెళ్తుండగా బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కడంతో టైరు ఊడిపోయింది. అయితేడ్రైవర్ అప్రమత్తమై చాకచక్యంగా పక్కకు ఆపడంతో ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు.

ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం

(5వ పేజీ తరువాయి)

పంట కోతకు రాగా, రైతులు పంట కోసి ఆర బెడుతున్నారు. ఎస్సారెస్పీ ఆయకట్టు భూముల్లో వేసిన పంట కోతకు రావడానికి మరింత సమయం పట్టను న్నది. నవంబర్ మొదటి వారంలో వరి కోతలు ముమ్మ రం కానున్నాయి. కోతలను బట్టి కేంద్రాలను ఆరం భించనున్నారు. రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశాలు న్నాయని వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సీజన్‌లో వరి కోసిన వెంటనే 17 శాతంలోపు తేమ రాదు. కనీసం నాలుగైదు రోజులు ఆరబెడితే గానీ తేమ రాదని రైతులు చెబుతున్నారు. ధాన్యాన్ని ఆరబోసేందుకు స్థలం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

దళారులకు విక్రయించవద్దు..

- ముప్పిడి శ్రీకాంత్‌రెడ్డి, డీఎం సివిల్ సప్లయిస్



ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరలు పొందాలి. దళారులకు విక్రయించి నష్టపోవద్దు. సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుంది. జిల్లాలో 4 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఆ మేరకు 334 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. రైతులకు ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నాం.

పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని జడ్పీ హెచ్‌ఎస్ బాయ్స్ హైస్కూల్‌లో గురువారం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై నిఘా ఉంచాలని సూచించారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్యానికి గురికావడంతోపాటు భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. డ్రగ్స్‌కు బానిసలైతే గోదావరిఖని ప్రభుత్వ ఎడిక్షన్ సెంటర్లో చికిత్స ఇప్పించాలని సూచించారు. యువత సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు.

కోల్‌సిటీ, (ఆంధ్రజ్యోతి): పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్కూల్స్, కళాశాలల విద్యార్థులకు రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో 'డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండగలరు' అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ఎస్‌ఐ రమేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో 91మంది పాల్గొన్నారు. విజేతలకు త్వరలో బహుమతులు అందజేస్తామని సీఐ తెలిపారు.



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఓదెల,(ఆంధ్రజ్యోతి): పొత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఎస్‌ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రజలకోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ త్యాగాలు మరవలేనివన్నారు.

కమాన్‌పూర్, (ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంథని పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్‌ఐ కొట్టే ప్రసాద్‌తోపాటు హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సభ్యులు విజయ్‌గౌడ్, కీర్తి పూర్ణచందర్, నల్లవెల్లి ఈశ్వర్, గరిగంటి విష్ణు రక్తదానం చేశారు.

ముత్తారం, (ఆంధ్రజ్యోతి): రక్తదానం మహాదానమని ఎస్‌ఐ రవికుమార్ అన్నారు. మంథని పోలీస్‌స్టేషన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా ముత్తారం మండలానికి చెందిన 32 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు.

జ్యోతినగర్, (ఆంధ్రజ్యోతి): ఎన్‌టీపీసీ పోలీసులు విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌టీపీసీ పోలీస్‌స్టేషన్‌లో విశ్వభారతి స్కూల్ విద్యార్థులకు ఆయుధాల విధానాన్ని వివరించారు. పోలీసుల విధులు, చట్టాలు, పిటిషన్ మేనేజ్‌మెంట్, ఫింగర్ ప్రింట్స్, డయల్ 100, ఆయుధాల ప్రాముఖ్యత అంశాలను పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు చట్టం ముందు సమానులేనన్నారు. ఎన్టీపీసీ ఎస్‌ఐ ఉదయ కిరణ్, ఎస్‌ఐ 2 లచ్చన్న, సిబ్బంది, పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో అల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ

సుల్తానాబాద్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అల్ఫోర్స్ హైస్కూల్ విద్యార్థి వినీష్ రావు జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకున్నాడు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన 28వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ టగ్ ఆఫ్ వార్ పోటీల్లో జిల్లా నుంచి అల్ఫోర్స్ విద్యార్థి వినీష్ రావుకు అవకాశం దక్కింది. తెలంగాణ జట్టులో 8 మంది క్రీడాకారులు పాల్గొనగా జాతీయ స్థాయిలో ఆడటం గర్వకారణమని విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి వినీష్ రావుకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

శుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం



హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న స్వప్నరాణి

పెద్దపల్లి రూరల్/కల్చరల్ అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు శుభ్రంగా ఉంచడంతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ స్వప్నరాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, పెద్దకల్వలలోని బాలికల హాస్టల్, ట్రినిటి బాలికల వసతి గృహాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వ మైనారిటీ స్కూల్ కిచెన్ పరిశుభ్రంగా ఉండటం చూసి హెచ్‌ఎం, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్ బాగుంటుందని అన్నారు. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మల్లన్న క్షేత్రంలో అదనపు కలెక్టర్ పూజలు

ఓదెల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో గురువారం అదనపు కలెక్టర్ వేణు పూజలు నిర్వహించారు. అనంతరం రామాలయాన్ని దర్శించుకున్నారు. ఈవో సదయ్య అదనపు కలెక్టర్ ను సన్మానించి ఆలయ చిత్రపటాన్ని అందజేశారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



కాల్వశ్రీరాంపూర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, సుల్తానాబాద్‌లో వరికి మద్దతు ధర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్/సుల్తానాబాద్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొక్కజొన్న 14శాతం తేమతో రూ.2400 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. మాజీ మంత్రి హరీ‌ష్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంలో 22 నెలల్లో చేసిన అభివృద్ధి శూన్యమని చెప్పడం సిగ్గు చేటన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరి పంటకు మద్దతు ధర పట్టిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాశరావు, మాజీ జడ్పీటీసీ గోపగోని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ వేణు, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ ఆఫీసర్ మనోవార్, తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ గర్రెపల్లి శంకర్, మార్కెటింగ్ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సదయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఖనిలో జిల్లాస్థాయి యోగా పోటీలు



యోగా ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

కోల్‌సిటీటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ యోగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్ ఆవరణలో గురువారం జిల్లాస్థాయి అండర్ 10, 12, 14 విభాగాలలో యోగా పోటీలు నిర్వహించారు. పోటీలో సుమారు 50 మంది బాలబాలికలు పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. జిల్లా యోగా సెక్రటరీ సూర్యదేవర వెంకటేశ్వరరావు జ్యోతి, అధ్యక్షుడు కే కవిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ హసీనా బేగం, డైరెక్టర్ విజయ్‌కుమార్, పీఈటీలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్

పెద్దపల్లి కల్చరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): కోరుట్లలో ఈనెల 18, 19 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు లాస్యప్రియ, మహి, తనీష్‌లు జాతీయస్థాయికి ఎంపికయ్యారు. వచ్చే నెల మహారాష్ట్రలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ఎంపికపై గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల మాసివ్ క్లీనింగ్

కోల్‌సిటీటౌన్, అక్టోబర్ 23 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని బస్టాండ్ ప్రాంగణంలో శాతవాహన యూనివర్సిటీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం మాసివ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇనుగాల మనోహర్ మాట్లాడుతూ మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రాం ఆవశ్యకతను వివరించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాలని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్లాస్టిక్ వాడడం వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ స్టేట్ యూత్ ఆఫీసర్ సైదానాయక్ మాట్లాడుతూఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు స్వచ్ఛత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ వాణిశ్రీ, డిపో మేనేజర్ నాగభూషణం, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ వెంకట్ స్వామి మాట్లాడారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జై శంకర్ ఓజ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వై ప్రసాద్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సాంబశివుడు, డాక్టర్ నరేష్, శంకర్ పాల్గొన్నారు. బస్టాండ్, జూనియర్ కళాశాల ఆవరణలో వలంటీర్లు చెత్తను తొలగించారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఇనుగాల మనోహర్

ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

కోల్‌సిటీ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జలశక్తి అభియాన్‌లో భాగంగా డిసెంబర్ 31వ తేదీలోగా 10వేల ఇంకుడు గుంతల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్టు కార్పొరేషన్ కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ పేర్కొన్నారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఇండ్ల యజమానులు స్థలాన్ని చూపిస్తే నగర పాలక సంస్థనే ఇంకుడు గుంతలు నిర్మిస్తుందని, యజమానులు స్వయంగా నిర్మించుకునేందుకు ముందుకు వస్తే ఆస్తి పన్నుల్లో 10శాతం రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. ఆర్‌పీలు ఇంటింటా సర్వే చేయాలని, ఇంకుడు గుంతలు లేని ఇండ్లను గుర్తించాలని పేర్కొన్నారు. నల్లా కనెక్షన్ వివరాలను అమృతం యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్‌టీపీసీ హెలీప్యాడ్ ట్యాంకు పరిధిలో 24గంటల మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. డిప్యూటీ కమిషనర్ మారుతిప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఉమామహేశ్వర్‌రావు, ఎస్‌ఈ గురువీర, ఈఈ రామన్, ఏసీపీ శ్రీహరి, ఆర్‌ఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఈ ఏడాది చివరిలోగా టీబీ నిర్మూలనే లక్ష్యం

ధర్మారం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది చివరిలోగా టీబీ నిర్మూలనే లక్ష్యంగా ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మేడారం ప్రాథమిక కేంద్ర వైద్యులు డాక్టర్ అనుదీప్, సుష్మితలు తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో టీబీ సోకే వారిని గుర్తించి గ్రూపులుగా విభజించామన్నారు. పీహెచ్‌సీ పరిధిలో 11299 మందిని గుర్తించామని, వీరందరిని నాలుగు నెలలుగా పెద్దపల్లి జీజీహెచ్‌లో ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 67 టీబీ పాజిటీవ్ కేసులను గుర్తించి పోషకాహార కిట్లు అందించామన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నేటి నుండి మోబైల్ ఎక్స్‌రే మిషన్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.



రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలి

గోదావరిఖని, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మికులు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యమవుతుందని, సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్‌రాజ్‌ను కోరారు. గురువారం కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిని సందర్శించి అనంతరం సీఎంఓతో సింగరేణిలో ఉన్న ఆసుపత్రుల్లో జరుగుతున్న పరిణామాలపై మాట్లాడారు. సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందక కార్మికులు, వారి కుటుంబాలు, రిటైర్డ్ ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని, యాజమాన్యం అన్ని రకాల మందులతోపాటు పరీక్షలు నిర్వహించేందుకు పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆరోగ్యం విషయంలో యాజమాన్యం రాజీ పడకుండా అవసరమైతే కార్పొరేట్ హాస్పిటల్స్‌కు పంపించి వైద్యం అందించాలన్నారు. ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ ఉన్నారు.

సింగరేణి కళాకారుడికి సన్మానం

రామగిరి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ఉద్యోగం చేస్తూ కళాకారుడిగా గుర్తింపు పొందిన ఓసిపి-1 కన్వేయర్ ఆపరేటర్ కొండ్ర రాధాకృష్ణను గురువారం కళాకారులు రాణిరుద్రమాదేవి క్రీడా ప్రాంగణంలోని సిఆర్ క్లబ్‌లో సన్మానించారు. ఆర్జీ-3 ఏరియా ప్రాంతీయ స్థాయి సాంస్కృతిక పోటీలలో నిరీక్షణ క్రియేషన్స్ అధినేత చంద్రపాల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కళాకారుడిగా గుర్తింపు పొందిన రాధాకృష్ణ పదవి విరమణ పొందనున్నారు. కళాకారులు స్వామి, మేజిక్ రాజా, అంజి, దేవయ్య, ప్రసాద్, సదానందం, నారాయణ, మహేందర్, శ్రీనివాస్, రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

ఖనిజాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం



ఎన్‌ఎఫ్‌టీడీసీ సంస్థతో ఒప్పందం చేసుకుంటున్న సింగరేణి సీఎండీ బలరాం

గోదావరిఖని, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా కీలక ఖనిజ రంగంలో ప్రవేశిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మక ప్లాంటు నిర్మాణం చేపట్టనుంది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం కేంద్ర ప్రభుత్వ అధికారిక పరిశోధన సంస్థ నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎన్‌ఎఫ్‌టీడీసీ)తో ఒప్పందం కుదుర్చుకుంది. సీఎండీ ఎన్ బలరామ్, ఎన్‌ఎఫ్‌టీడీసీ నుంచి డైరెక్టర్ బాలసుబ్రమణియన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. సింగరేణి సీఎండీ వివరాలను వెల్లడించారు. సింగరేణి ప్రాంతంలో లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని తెలుసుకోవడానికి, ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మకంగా ఒక ప్లాంట్‌ను కొత్తగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని ఎన్‌ఎఫ్‌టీడీసీ సంస్థ నుంచి తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్‌లో సింగరేణి ఓవర్ బర్డెన్ మట్టిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌తో పాటు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే ఫ్లై యాష్, ఇతర వేస్ట్ మెటీరియల్స్‌లో లభ్యమయ్యే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌ను గుర్తిస్తామని, ప్రయోగాత్మకంగా వీటిని ఉత్పత్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఎఫ్‌టీడీసీ ఉన్నతాధికారులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో తాము ఇప్పటికే పరిశోధనలు ప్రారంభించామని, కొన్ని కీలక ఖనిజాలు ఓవర్ బర్డెన్ మట్టిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే ఫ్లై యాష్‌లో ఉన్నట్లు గుర్తించామని, కొత్తగూడెంలో స్థాపించనున్న పైలట్ ప్లాంట్ ద్వారా మరింత సమాచారం లభిస్తుందన్నారు. సింగరేణి డైరెక్టర్ (పీపీ) కే వెంకటేశ్వర్లు, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టీ శ్రీనివాస్, జీఎం (బిజినెస్ డెవలప్‌మెంట్) రాందాస్, జీఎం (ఎక్స్‌ప్లోరేషన్) శ్రీనివాసరావు, ఎన్‌ఎఫ్‌టీడీసీ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కోల్‌ఇండియా స్థాయిలో గుర్తింపు తేవాలి

రామగిరి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): క్రీడా పోటీల్లో కోల్‌ఇండియా స్థాయిలో సింగరేణికి గుర్తింపు తేవాలని డిజిఎం క్వాలిటీ బి.వి సత్యనారాయణ అన్నారు. గురువారం ఆర్జీ-3, ఏపిఏ డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీలోని రాణిరుద్రమాదేవి క్రీడా ప్రాంగణలో వర్క్‌పిపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రీజినల్ స్థాయి కల్చరల్ పోటీలను డిజిఎం క్వాలిటి ప్రారంభించారు. కోల్‌ఇండియా స్థాయిలో నిర్వహించే పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి రీజియన్‌కు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వీరావు, కొటరవీందర్‌రెడ్డి, సునీల్‌ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్సాశ్రీనివాస్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, నిర్వాహంకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల వివరాలు నమోదు

పెద్దపల్లి రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధిహామీ పథకం కింద అధికారులు తనిఖీలు నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. గురువారం భోజన్నపేటలో ఈజీఎస్ జేఈ రాజయ్య నిర్మాణాలను పరిశీలించి ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యదర్శి శైలజ, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది మల్లేష్, సతీష్ ఉన్నారు.

కమాన్‌పూర్, (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను ఎంపీడీఓ లలిత సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపికకు ఆమె లబ్ధిదారుల వద్దకు వెళ్లి పరిశీలించారు. గుండారం, పేరపల్లి, పెంచికల్‌పేట గ్రామాల్లో లాగిన్‌ను నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఇందిరమ్మ జాబితాలోని 20 శాతం సర్వేను నిర్వహించారు. కార్యదర్శులు బచ్చల ప్రసాద్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

పారుపల్లి పాఠశాలలో ఏఐ బోధన

ముత్తారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఏఐ విద్యాబోధనతో విద్యార్థుల అభ్యసన మెరుగు పడుతుందని పారుపల్లి పీఎంశ్రీ పాఠశాల ప్రిన్సిపాల్ సదానందం అన్నారు. పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధనను గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 3, 4, 5 తరగతుల్లో విద్యనభ్యసించడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఏఐ ద్వారా తెలుగు, ఇంగ్లీష్, గణితంలో కంప్యూటర్‌కు అనుసంధానంగా బోధన చేస్తామని తెలిపారు.

2న గోదావరికి మహా హారతి

మంథని, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నవంబర్ 2న మంథని గోదావరి నది తీరంలో మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉత్సవ కమిటీ కొత్త శ్రీనివాస్, మేడగోని రాజమౌళిగౌడ్, నాంపెల్లి రమేష్, రావుల సతీష్, బత్తుల సత్యనారాయణ, నారమల్ల కృష్ణ, కొమురయ్య, నరెడ్ల రాజేష్, గురవేష్, మల్లేష్, వెంకటేష్‌లు గురువారం తెలిపారు.

పీఆర్‌టీయుటీఎస్ మండల అధ్యక్షుడి ఎన్నిక

ధర్మారం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌టీయుటీఎస్ మండల అధ్యక్షుడిగా గంకిడి వెంకటరమణరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలో మండల అసోసియేట్ శ్రీనివాస చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంటరమణరెడ్డి ఎన్నికను పీఆర్‌టీయు సభ్యులు ఏకగ్రీవం చేశారు. ఎన్నికకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గుండు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దేవి రమేష్, చిల్ల నరేష్, ఎన్నికల పరిశీలకులు ముద్దసాని సతీష్, సురేంద్రనాయక్, రమేష్‌నాయక్ అధ్యక్షుడిని అభినందించారు.

ప్లాస్టిక్ భూతాన్ని రూపుమాపాలి

కమాన్‌పూర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రజలు ప్లాస్టిక్ వినియోగించడం మానివేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, కోశాధికారి విజయ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలువురికి చేతి సంచులను పంపిణీ చేశారు. నల్లవెల్లి శంకర్, ప్రభాకర్, ముకుంద రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాపు తనిఖీ

పెద్దపల్లి టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్‌కుమార్ గురువారం పలు మెడికల్ షాపులను తనిఖీ చేశారు. మూడు రోజుల క్రితం ప్రణీత్ పిల్లల ఆసుపత్రిలోని మెడికల్ షాపులో కల్తీ సిరప్ ఇచ్చాడని బాధితుడు చిరంజీవి జిల్లా వైద్య అధికారి వాణిశ్రీకి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును జిల్లా వైద్యాధికారి డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపించారు. ఆయన రంగంలోకి దిగి ప్రణీత్ పిల్లల ఆసుపత్రి మెడికల్ షాపును పరిశీలించి బాధితుని వద్ద నుంచి సిరప్‌ను సేకరించి ల్యాబ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ షాప్ నిర్వాహకులు బిల్లు ఇవ్వాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయాన్ని తరలించవద్దు

మంథని, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఏఎస్‌డబ్ల్యూవో ఆఫీసులో సిబ్బంది, ఉద్యోగులు లేరనే సాకుతో కార్యాలయాన్ని పెద్దపల్లి తరలించవద్దని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గురువారం ఆందోళన చేశారు. ఇక్కడి సిబ్బంది పెద్దపల్లి డిప్యూటేషన్ పంపి కార్యాలయాన్ని తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చర్యలను మానుకోవాలన్నారు. హాస్టళ్ళపై పర్యవేక్షణ ఉండక ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు. సందీప్, రాజ్‌కుమార్, సాయితేజ, పునీత్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సామెల్

మంథనిరూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా కల్వల సామెల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిరిపురం సెనగోగు చర్చిలో గురువారం జరిగిన సమావేశంలో మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి దాస్, జాన్‌పాల్‌ల ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సందిళ్ళ అబ్రహం, ఉపాధ్యక్షుడిగా ఆరుమల్ల ఎలీషా, సహాయ కార్యదర్శిగా మంథని మార్కు, సభ్యులుగా దూడ మహేష్, నిట్టూరి సత్యకీర్తి, బడికెల సాత్విక్, కన్నూరి సదానందం, వడ్ల డేవిడ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ కొలుపు

పాలకుర్తి,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి):మండలం పరిధిలోని జయ్యారం గ్రామంలో గురువారం ఘనంగా పోచమ్మ కొలుపు ప్రారంభమైంది. గ్రామంలోని పాత గ్రామ పంచాయతీ వద్ద ఉన్న పోచమ్మ విగ్రహాలకు పంబాల పూజారులు పూజలు చేసి గ్రామ పొలిమేరల వద్ద ముడుపులు కట్టారు. గ్రామంలోని యువకులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సేవకే పోలీసులు

పాలకుర్తి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రజా సేవకే పోలీసులు నిత్యం పని చేస్తున్నారని బసంత్‌నగర్ ఎస్‌ఐ నూతి శ్రీధర్ అన్నారు. గురువారం మండలం పరిధిలోని రామరావుపల్లె తదితర గ్రామాల్లో సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పోలీస్ కళాజాతా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పోలీస్ సేవలను వివరించారు. కళాకారులు ఆలపించిన గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

సీఐటీయూ మండల కార్యవర్గం

సుల్తానాబాద్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ మండల సమావేశం ఐబీ గెస్ట్ హౌస్‌లో గురువారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, జిల్లా మహాసభలు నవంబర్ 15, 16 తేదీల్లో పెద్దపల్లిలో నిర్వహిస్తామని, మహాసభలకు అన్ని రంగాల కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు పాల్గొని సహకరించాలన్నారు. మండల కన్వీనర్‌గా తాండ్ర అంజయ్య, కమిటీ సభ్యులుగా బ్రాహ్మాచారి, పూసాల సంపత్, మాతంగి రాజమల్లు, భగవాన్, ప్రశాంత్, ఆరేపల్లి సురేష్, మంజూర్, ఆవునూరి కుమార్, పోగుల తిరుపతి, గున్నాల అన్నపూర్ణ, తుడిచెర్ల స్వరూప, నరసింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శీలేశ్వర-సిద్ధేశ్వరాయంలో నిత్య భజన ప్రారంభం

మంథని, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శీలేశ్వర-సిద్ధేశ్వరాలయంలో నెల రోజుల పాటు నిత్య భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం, సాయంత్రం జరిగే గణపతి పూజ, మహారుద్రాభిషేకం, నమకం, చమకం పారాయణం చేస్తున్నారు. నెల రోజుల పాటు రాత్రి 7:30 నుంచి 9 గం టల వరకు భజన కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు లోకే రాధాకిషన్‌రావు, మనోహర్, శరత్, అర్చకులు రమేష్, భజన కమిటీ నిర్వాహకులు శ్రీరాంభట్ల నరహరి, నల్గొండ శ్రీనివాస్, అవధానుల శ్రీనివాస్, కొంజర్ల విష్ణుదాస్‌లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

ముత్తారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన లక్ష్మణ్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంత్రి శ్రీధర్‌బాబు రూ.1.25 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయగా మంత్రి సహాయకుడు బాధితునికి అందజేశారు.

మార్కెట్ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మీర్జంపేటలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తల్లి రాధమ్మ ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే విజయరమణరావు గురువారం రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సుల్తానాబాద్ గాంధీనగర్‌కు చెందిన మేరుగు సుగుణ మృతి చెందగా ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.